నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

పరిశ్రమలు.. ప్రగతి రథసారథులు



వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు

- వ్యవసాయ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలను వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అని అంటారు.
- భారతదేశంలో బట్టల తయారీ చేతిమగ్గం, మర మగ్గం, మిల్లుల్లో చేస్తున్నారు. చేతితో తయారు చేసే ఖద్దరు వల్ల అనేకమందికి ఇంటి నుంచే ఉపాధి లభిస్తుంది.
- వస్త్ర పరిశ్రమ రైతులకు, దూది తీసేవారికి గింజ నుంచి పత్తి వేరు చేయడం, వడకటం, నేయటం, రంగులద్దడం, బట్టల డిజైనింగ్, ప్యాకేజింగ్, బట్టలు కుట్టడం వంటి పనుల్లో ఉపాధి కల్పిస్తుంది.
- రసాయనాలు, అద్దకం, రంగులు, మిల్లు నిల్వాలు, ప్యాకేజింగ్, ఇంజినీరింగ్ పనులు వంటి ఇతర పరిశ్రమలకు మద్దతునిస్తుంది.
- దేశం నుంచి నూలు వస్త్రాలను అమెరికా, ఇంగ్లండ్, ఫ్రాన్స్, తూర్పు ఐరోపా దేశాలు, నేపాల్, సింగపూర్, శ్రీలంక, ఆఫ్రికా దేశాలు దిగుమతి చేసుకుంటాయి.

ఖనిజ ఆధార పరిశ్రమలు

- ఖనిజాలను లోహాలను ముడి పదార్థాలుగా ఉపయోగించే పరిశ్రమలు
- భారత ద్వీపకల్పంలో ఇనుము, ఉక్కు కర్మాగారాలకు అవసరమయ్యే ఖనిజాలు లభ్యమవుతాయి.

1. ఇనుము - ఉక్కు కర్మాగారం

- ఇది మౌలిక పరిశ్రమ. ఉక్కు ఉత్పత్తి వినియోగం దేశ ప్రగతికి చిహ్నంగా భావిస్తారు.
- దీనికి ఇనుపఖనిజం, కోక్‌బొగ్గు, సున్నపురాయి 4:2:1 నిష్పత్తిలో అవసరం
- ఉక్కు గట్టిగా ఉండేందుకు కొంత మోతాదులో మాంగనీసు కలుపుతారు.
- భారతదేశంలో సగటు వార్షిక తలసరి ఉక్కు వినియోగం 32 కిలోలు.
- దుక్క ఇనుము ఉత్పత్తిలో భారతదేశానిది మొదటిస్థానం
- ఇనుము, ఉక్కు కర్మాగారానికి అవసరమైన ఖనిజాలు, ఇంధనాలు ద్వీపకల్ప పీఠభూమిలో ఎక్కువగా లభించడం వల్ల ఈ కర్మాగారాలు స్థాపించబడతాయి.

2. అల్యూమినియం శుద్ధి

- దేశంలోని లోహ పరిశ్రమల్లో ఈ పరిశ్రమ రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది.
- దీన్ని విమానాలు, పాత్రలు, తీగల తయారీకి ఉపయోగిస్తారు. ఎందుకంటే ఇది తుప్పు పట్టదు, తేలికగా ఉంటుంది. దృఢంగా ఉంటుంది. వేడిని బాగా ప్రసరిస్తుంది.
- భారతదేశంలో 8 అల్యూమినియం శుద్ధి పరిశ్రమలున్నాయి. ఒడిశా పశ్చిమబెంగాల్, కేరళ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తమిళనాడులో ఉన్నాయి.
- ఈ పరిశ్రమలో ముదురు ఎరుపు రంగులో ఉండే బాక్సైట్ ఉపయోగిస్తారు.
- 2004లో భారతదేశం 600 మిలియన్ టన్నులకు పైగా అల్యూమినియం ఉత్పత్తి చేసింది.

ప్రభుత్వం – పారిశ్రామికాభివృద్ధి తొలి సంవత్సరాలు

- భారత పార్లమెంటు నిర్ణయించిన ప్రకారం దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయబడును.
- స్వాతంత్ర్యం తర్వాత పెద్ద పరిశ్రమల స్థాపనకు భారీ పెట్టుబడులు కావాల్సివస్తుందని ప్రభుత్వం ఈ విధమైన పద్ధతి అనుసరించింది.
- ప్రభుత్వం మౌలికరంగ పరిశ్రమలు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెడితే ప్రైవేటు రంగం విస్తరించుకునేందుకు అవకాశం ఉంటుందని భావించారు.
- మౌలిక పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఎక్కువ ధనమే కాకుండా ఎక్కువ సమయం కూడా పడుతుంది. ప్రైవేటు సంస్థలు ఇటువంటి పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా లేవు.
- మౌలిక సదుపాయాలైన రోడ్డు, రైలు, వాయు, జల రవాణా, నీటి సరఫరా, విద్యుత్, సహజ వాయువు ముడి చమురు ఉత్పత్తులు వంటి సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం స్వీకరించింది.

లైసెన్సింగ్ విధానం లోపాలు

- పారిశ్రామిక సంస్థల స్థాపన ఉత్పత్తికి లైసెన్సింగ్ విధానం అమల్లో ఉండేది. ఈ విధానం అనేక విమర్శలకు గురైంది.
- పారిశ్రామిక కేంద్రాన్ని స్థాపించాలనుకునేవారు ఎన్నో విధానాలను అనుసరించాల్సి వచ్చేది. ప్రభుత్వ కార్యాలయాల నుంచి అనుమతి పొందడానికి ఎన్నో సంవత్సరాలు వేచి ఉండాల్సి వచ్చేది.
- దరఖాస్తుల పరిశీలనలో పరిపాలనా సంబంధ ఆటంకాలు ఉండేవి. ఇది లంచాలు అనే అనారోగ్య పరిస్థితికి దారి తీసింది.
- అన్ని సందర్భాల్లో అత్యంత సమర్థ ఉత్పత్తిదారులకు లైసెన్స్‌లు దక్కేవి కావు.
- పారిశ్రామికాభివృద్ధికి లైసెన్సింగ్ విధానం అవరోధంగా మారిందని, పరిశ్రమల అనుమతులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం కలుగుతుందని, లైసెన్సింగ్ విధానం దుర్వినియోగం అయ్యిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
- పారిశ్రామిక లైసెన్స్‌లు కొంతమందికే మంజూరయ్యేవి. రాజకీయ సంబంధాలున్న వారికి, ఆర్థికంగా శక్తివంతులకు మాత్రమే లభించేవి. పలుకుబడి, శక్తి కలిగిన వారు ఒకటి కంటే ఎక్కువ ఉత్పత్తుల లైసెన్స్‌లు పొందేవారు.

చిన్న ఉత్పత్తిదారుల సంరక్షణ చర్యలు

- ఇవి కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. పెద్ద ఉత్పత్తిదారులే చిన్న ఉత్పత్తిదారుల ముసుగులో ఉత్పత్తి చేసేవారు.

నాణ్యత లోపాలు

- దేశంలో ఉత్పత్తి చేసే అత్యున్నత వస్తువులు ఇతర దేశాలతో పోల్చితే తక్కువ నాణ్యత ఉండేవి.
- ప్రైవేటు రంగంలోని పరిశ్రమలను సైతం ప్రభుత్వం నియంత్రించడం వల్ల పోటీ తక్కువగా ఉండేది. నూతన యంత్రాలు, ముడి పదార్థాలు పారిశ్రామిక వస్తువుల ఎగుమతులు దిగుమతులపై ఆంక్షలుండేవి.
- ప్రభుత్వ నియంత్రణ వల్ల భారతీయ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందలేదని, సాంకేతికంగా కూడా అభివృద్ధి సాధించలేదని అధిక ధరలకు వస్తువులను ఉత్పత్తి చేస్తుందని చాలామంది భావించారు.

నూతన పారిశ్రామిక విధానంలోని ప్రధానాంశాలు

- కర్మాగారాల్లో తయారైన వినియోగ వస్తువులు దేశంలోకి దిగుమతి చేసుకునేలా చట్టాలు సడలించింది.
- నూతన వాణిజ్యవేత్తలను ప్రోత్సహించడానికి అనేక నియమాలు సరళీకృతం చేసింది.
- ప్రభుత్వానికి కేటాయించిన అనేక రంగాల్లో ప్రైవేటు పరిశ్రమలను అనుమతించారు.
- విదేశీ, ప్రైవేటు, ప్రభుత్వ కంపెనీలు దేశంలో నెలకొల్పడానికి అనుమతిచ్చారు.
- ప్రభుత్వ ఆధీన పరిశ్రమల్లో కొన్ని ప్రైవేటు వారికి విక్రయించారు. కొన్నిటికి ప్రభుత్వ నిధులు తగ్గించారు. ఈ సంస్థల్లో ప్రభుత్వ జోక్యం తగ్గించి స్వతంత్ర నిర్ణయాలకు అవకాశం కల్పించారు.

పారిశ్రామిక విధానాల ఫలితాలు

- పారిశ్రామిక సంస్థల సంఖ్య పెరిగింది. కానీ ఉపాధి ఆశించిన స్థాయిలో పెరగలేదు. ఎక్కువగా చిన్న ఉద్యోగాలు కల్పించబడ్డాయి.
- సంఘటిత రంగంలో 2 లక్షల పెద్ద కర్మాగారాలు, అసంఘటిత రంగంలో 3 కోట్ల చిన్న పారిశ్రామిక కేంద్రాలు ఉన్నాయి.
- ఇవన్నీ దేశంలో 46 కోట్ల కార్మిక వర్గంలో ఐదింట ఒక వంతుకు ఉపాధి కల్పిస్తున్నాయి.
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా పరిశ్రమల్లో ఉపాధి శాతం ఆశించినంత పెరగలేదు.
- కార్మికుల్లో చాలా మంది చిన్న పారిశ్రామిక కేంద్రాల్లో ఉపాధి పొందుతున్నారు. వీటిలో కార్మికులకు వేతనాలు తక్కువ, భద్రత కూడా తక్కువే.

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

1. వస్త్ర పరిశ్రమ

- పారిశ్రామిక ఉత్పత్తిలో దీని వాటా 14 శాతం.
- వ్యవసాయం తరువాత అధిక ఉపాధి కల్పించే పరిశ్రమ
- ఈ రంగం నుంచి విదేశీమారక ద్రవ్యంలో 24.6 శాతం వస్తుంది.
- స్థూల జాతీయోత్పత్తిలో 4 శాతం ఈ పరిశ్రమ నుంచి వస్తుంది.
- ముడి సరుకు నుంచి అత్యంత విలువైన ఉత్పత్తుల వరకు స్వావలంబన సాధించిన ఏకైక పరిశ్రమ

నూలు వస్త్రాలు

- ప్రాచీన భారతదేశంలో చేతితో దారం వడికి చేనేత ద్వారా బట్ట నేసేవారు
- 18వ శతాబ్దం తరువాత మనదేశంలో మరమగ్గాలు వాడుకలోకి వచ్చాయి.
- మొదటి నూలు మిల్లును ముంబయిలో 1854లో స్థాపించారు.
- రెండు ప్రపంచ యుద్ధాల కాలంలో మన

దేశంలో వస్త్ర పరిశ్రమలు అభివృద్ధి చెందాయి.
- దేశంలో ప్రస్తుతం 1600 నూలు మిల్లులు ఉన్నాయి. 80 శాతం ప్రైవేటు రంగం, మిగిలినవి ప్రభుత్వ, సహకార రంగాల్లో ఉన్నాయి.
- ఈ పరిశ్రమ గుజరాత్, మహారాష్ట్రలో కేంద్రీకృతం అయ్యింది.
- ముడి పదార్థాలు లభించడం, మార్కెటింగ్, రేవు సౌకర్యాలు, తేమ వాతావరణం ఈ పరిశ్రమ కేంద్రీకరణకు కారణమైంది.
- నూలు వడకటం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడులో కేంద్రీకృతం అయ్యింది.

2. జనపనార పరిశ్రమ

- జనపనార, జనపనార వస్తువుల ఉత్పత్తిలో భారతదేశానిది ప్రపంచంలో మొదటి స్థానం.
- ఎగుమతుల్లో బంగ్లాదేశ్ తరువాత మన దేశం రెండో స్థానంలో ఉంది.
- జనపనార మిల్లులు అధికంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హుగ్లీ నదీ తీరంలో కేంద్రీకృతమైయ్యాయి. ఇక్కడ జనుము ఉత్పత్తి అధికంగా ఉండటం, జలరవాణా, పక్కరాష్ట్రాల నుంచి కార్మికుల లభ్యత వంటి అంశాలు ఈ పరిశ్రమకు అనుకూలించాయి.
- దేశంలో సుమారు 70 జనపనార మిల్లులున్నాయి. వీటిలో ఎక్కువ హుగ్లీ నదీతీరం వెంట 98 కి.మీ. పొడవు 3 కి.మీ వెడల్పులో కేంద్రీకృతమై ఉన్నాయి.
- జనపనార సులభంగా భూమిలో కలిసిపోయి పర్యావరణానికి మేలు చేస్తుంది.
- మొదటి జనపనార మిల్లును కోల్‌కతా దగ్గర రిష్రాలో 1859లో స్థాపించారు.
- జనపనార పరిశ్రమ 2.61 లక్షల కార్మికులకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుంది. పరోక్షంగా జనుము, గోగు సాగు చేసే 40 లక్షల

చిన్న సన్నకారు రైతులకు మద్దతు ఇస్తుంది.
- పెద్ద పట్టణ కేంద్రం అయిన కోల్‌కతా జనపనార వస్తువుల ఎగుమతికి బ్యాంకింగ్ బీమా, రేవు సౌకర్యాలు కల్పిస్తుంది.
- 1947లో దేశ విభజన తర్వాత జనపనార మిల్లులు భారతదేశంలో ఉండిపోయాయి. కానీ జనపనార ఉత్పత్తిలో 3/4 వంతుల ప్రాంతం బంగ్లాదేశ్‌లో ఉండిపోయింది.
- జనపనారకు బదులుగా రసాయనికంగా తయారుచేసిన వస్తువుల నుంచి అంతర్జాతీయంగా ఎదురవుతున్న పోటీ, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఫిలిప్పీన్స్, ఈజిప్ట్, థాయిల్యాండ్ వంటి ఇతర ఎగుమతిదారుల నుంచి సవాళ్లను ఈ పరిశ్రమ ఎదుర్కొంటుంది.

విద్య, ఉద్యోగ సమాచారం

'నేషనల్ స్కిల్'లో ఐటీఐ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని కేంద్రప్రభుత్వ పరిధిలోని నేషనల్ స్కిల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ఐటీఐ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** ఐటీఐ
- **ట్రేడులు:** సోలార్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్), టర్నర్, మెషినిస్ట్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ (3డీ ప్రింటింగ్), డ్రోన్ టెక్నీషియన్, ఐటీ, ఐవోటీ టెక్నీషియన్ తదితరాలు
- **ప్రవేశాలు కల్పించే సంస్థలు:** నేషనల్ స్కిల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్- హైదరాబాద్, రామంతాపూర్, విద్యానగర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:** https://nstiwhyderabad. dgt.gov.in

రీసెర్చ్ ఫెలో ఖాళీలు

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ చేంజ్ (ఐఎస్‌ఈసీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** రీసెర్చ్ ఫెలో, డేటా అసిస్టెంట్
- **అర్హతలు:** డిగ్రీతోపాటు అనుభవం ఉండాలి
- **ఎంపిక:** షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 14
- **వెబ్‌సైట్:** https://www.isec.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: పీఐఈ, సోషల్ స్టడీస్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

(మే 26 తరువాయి)

6 అంకెల కనిష్ఠ బేసి సంఖ్య, 5 అంకెల గరిష్ఠ సరి సంఖ్యల మొత్తం?

69. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. స్థూపానికి 1 శీర్షం ఉంటుంది
2. దీర్ఘచతురస్రంలో ఎదుటి శీర్షాలను కలుపుతూ గీసిన రేఖలను కర్ణాలు అంటారు

3. ఇది శంఖువు వల రూపం
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

70. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. ఒక ఆకారం అన్ని భుజాల పొడవుల మొత్తం దాని చుట్టుకొలత అవుతుంది
బి. ఒక దీర్ఘచతురస్రాకార పొలం పొడవు, వెడల్పులు వరుసగా 60 మీ., 40 మీ. దాని చుట్టుకొలత 100 మీ.
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం, ఎ బి కు సరైన వివరణ
డి) ఎ సత్యం బి అసత్యం, బి ఎ కు సరైన వివరణ

71. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. రెండు దీర్ఘచతురస్రాల వైశాల్యాలు సమానం అయితే వాటి చుట్టుకొలతలు సమానం
2. టాన్‌గ్రాంలో 7 ఆకారాలు ఉంటాయి
3. పట చిత్రాన్ని బాగా అర్థం చేసుకోవడానికి స్కేలు అవసరం తప్పనిసరి
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

72. పట చిత్రంలో ఒక పటం 8 వాహనాలను సూచిస్తే 20 వాహనాలను సూచించడానికి ఎన్ని పటాలు కావాలి?
ఎ) 1 1/2 బి) 2
సి) 2 1/2 డి) 3

73. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. లవం 1గా ఉన్న భిన్నాలను ఏకాంక భిన్నాలు అంటారు
బి. 1/3, 1/7, 1/8 లు ఏకాంక భిన్నాలు
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం, ఎ బి కు సరైన వివరణ
డి) ఎ సత్యం బి అసత్యం, బి ఎ కు సరైన వివరణ

74. 1/6, 1/2, 1/3, 1/5లను ఆరోహణ క్రమంలో రాయండి.
ఎ. 1/2, 1/3, 1/5, 1/6
బి. 1/6, 1/5, 1/3, 1/2
సి. 1/6, 1/5, 1/2, 1/3
డి. 1/6, 1/2, 1/5, 1/3

75. 5/9 యూనిట్ల పొడవు కలిగిన రిబ్బన్ నుంచి 2/9 యూనిట్ల పొడవున్న రిబ్బన్ ముక్కను కత్తిరించిగా మిగిలిన రిబ్బన్ పొడవు?
ఎ) 1/9 యూనిట్లు
బి) 2/9 యూనిట్లు
సి) 3/9 యూనిట్లు
డి) 4/9 యూనిట్లు

76. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. 205 సెం.మీ.= 2 మీ. 50 సెం.మీ
2. మస్తాన్ 10 మీ. గోడను కట్టాలనుకుని 4 మీ. 10 సెం.మీ. గోడ పూర్తి చేస్తే ఇంకా 5 మీ. 9 సెం. మీ. కట్టాలి
3. 1 గంట 12 నిమిషాల 10 సెకన్లు = 4330 సెకన్లు
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 1 డి) 3

77. రామయ్య తన పొలంలో ఉదయం 3 గంటల 45 నిమిషాలు, సాయంత్రం 3 గంటల 55 నిమిషాలు పనిచేశాడు. అయితే అతను పొలంలో పనిచేసిన మొత్తం సమయం?
ఎ) 6 గం.ల 40 ని.లు
బి) 7 గం.ల 40 ని.లు
సి) 8 గం.ల 40 ని.లు
డి) 7 గం.ల 10 ని.లు

78. 5, 0, 8, 4, 3 అనే అంకెలను ఉపయోగిస్తూ రాసిన 7 అంకెల గరిష్ఠ, కనిష్ఠ సంఖ్యల మధ్య భేదం?
ఎ) 8885430 బి) 8881972
సి) 5884972 డి) 3000458

79. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. 720, 563, 042లో 720 మిలియన్ల ఉన్నాయి
2. 147, 235, 857లో పది మిలియన్ల స్థానంలో 4 ఉంది
3. పది మిలియన్లు – కోటి
4. గూగుల్ ప్లెక్స్ – $10^{10^{100}}$
ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
సి) 2, 3, 4 డి) 1, 3, 4

80. 1 మిలియన్ = ఎన్ని వేలు?
ఎ) 10 బి) 100
సి) 1000 డి) 10000

81. 6 అంకెల కనిష్ఠ బేసి సంఖ్య, 5 అంకెల గరిష్ఠ సరి సంఖ్యల మొత్తం?
ఎ) 199999
బి) 6 అంకెల కనిష్ఠ సంఖ్య, 5 అంకెల గరిష్ఠ సంఖ్యలో మొత్తం
సి) 999999 డి) ఎ, బి

82. శివ దగ్గర రూ.52,490 ఉంది. అతను రూ.15,870కు ఆవును, రూ.25,785కు బర్రెను కొంటే అతని దగ్గర మిగిలిన సొమ్ము?
ఎ) 41,655
బి) 25,785
సి) 15,870
డి) 10,835

83. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. లాభం = అమ్మిన వెల – కొన్న వెల
బి. ఒక వ్యక్తి ఒక వస్తువును రూ.28,000లకు కొని దాన్ని రూ.40,000లకు అమ్మితే అతనికి రూ.12,000 లాభం వస్తుంది
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం
డి) ఎ అసత్యం బి సత్యం

84. ఒక సైకిల్‌ను రూ.1500లకు కొని రూ.1350కి అమ్మగా అతనికి వచ్చిన లాభం, నష్టం?
ఎ) రూ.150 లాభం
బి) రూ.150 నష్టం
సి) రూ.100 లాభం
డి) రూ.100 నష్టం

85. ఒక మోటారు సైకిల్‌ను రూ.42,500లకు కొని, దాన్ని రూ.1800 నష్టంతో అమ్మితే, అమ్మిన ధర ఎంత?
ఎ) రూ.44300 బి) రూ.40700
సి) రూ.39700 డి) రూ.38700

86. ఒక వస్తువును రూ.250 లాభంతో రూ.1050లకు అమ్మితే ఆ వస్తువు కొన్న ధర ఎంత?
ఎ) రూ.1300 బి) రూ.1150
సి) రూ.800 డి) రూ.750

87. ఒక రైలు గంటలో 143 కి.మీ. దూరం ప్రయాణిస్తే ఒక రోజులో ఎన్ని కి.మీ.లు ప్రయాణిస్తుంది?
ఎ) 3,432 బి) 3,232
సి) 3,032 డి) 2,932

88. ఒక 3 అంకెల సంఖ్యలో ఒకట్ల స్థానం వందల స్థానానికి మూడు రెట్లు, పదుల స్థానం ఒకట్ల స్థానంలో సగం, వందల స్థానంలో కనిష్ఠ ప్రధాన సంఖ్య ఉండాలి అయితే ఆ సంఖ్య?
ఎ) 632 బి) 362
సి) 236 డి) 326

89. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. ఒక సంఖ్యను '1'తో గుణిస్తే అదే సంఖ్య వస్తుంది
2. ఒక సంఖ్యను '0'తో గుణిస్తే సంకలన తత్సమాంశం వస్తుంది
3. విభాజ్యం–శేషం = విభాజకం x భాగఫలం
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

90. కింది వాటిలో సరైనవాటిని గుర్తించండి.
ఎ. ముందుగా ఒక వస్తువు ధరను కనుగొని తర్వాత కావాల్సిన వస్తువుల ధరను కనుగొనడాన్ని ఏక వస్తు పద్ధతి అంటారు.
బి. 10 జామకాయల వెల రూ.50లు అయిన 7 జామకాయల వెల రూ.35
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం
డి) ఎ అసత్యం బి సత్యం

91. ఒక పబ్లికేషన్ జూలై నెలలో 3875 పుస్తకాలను ముద్రించిన అదే వంతున లీప్ సంవత్సరంలో ఎన్ని పుస్తకాలు ముద్రిస్తారు?
ఎ) 125 బి) 28,125
సి) 45,625 డి) 45,750

92. ఒక సైకిల్ ధర రూ.3950.. మోటారు సైకిల్ ధర, సైకిల్ ధరకు 13రెట్లు అయితే మోటారు సైకిల్ ధర ఎంత?
ఎ) 31,350 బి) 41,350
సి) 51,350 డి) 55,300

93. 1x9=9 12x9 =108 123x9=1107...లను పరిశీలించి 12345x9=?
ఎ) 11105 బి) 111105
సి) 1111105 డి) 1111104

94. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో 0, 2, 4, 6, 8లలో ఏది ఉన్నా అది '2' తో నిశ్శేషంగా భాగించవచ్చు
బి. 4301 అనేది 2తో నిశ్శేషంగా భాగించబడదు
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం, ఎ బి కు సరైన వివరణ
డి) ఎ సత్యం బి అసత్యం, బి ఎ కు సరైన వివరణ

95. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. ఒక సంఖ్య, దాని అన్ని గుణిజాలను నిశ్శేషంగా భాగిస్తుంది
2. ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో 0 లేక 5 ఉంటే ఈ సంఖ్య 5తో నిశ్శేషంగా భాగించవచ్చు
3. 7885 ను 10తో నిశ్శేషంగా భాగించవచ్చు
ఎ) 1, 2, 3 బి) 1, 3
సి) 1, 2 డి) 2, 3

96. 768A అనే సంఖ్య 5తో నిశ్శేషంగా భాగించే సంఖ్యలు ఎన్ని?
ఎ) 0 బి) 1 సి) 2 డి) 3

97. 10తో నిశ్శేషంగా భాగించే అన్ని సంఖ్యలు వేటితో కూడా నిశ్శేషంగా భాగించవచ్చు?
ఎ) 2 బి) 5 సి) 10 డి) అన్నీ

98. 147 అంకమూలం?
ఎ) 12 బి) 9 సి) 4 డి) 3

99. కింది వాటిలో 3తో నిశ్శేషంగా భాగించే సంఖ్య?
ఎ) 349 బి) 433
సి) 1106 డి) 2343

100. కింది వాటిలో 4తో నిశ్శేషంగా భాగించే సంఖ్య?
ఎ) 1235 బి) 3634
సి) 6850 డి) 6432

101. 304 X అనే సంఖ్య 4తో నిశ్శేషంగా భాగించవచ్చు. అయితే X విలువ?
ఎ) 0 బి) 4
సి) 8 డి) అన్నీ

102. 58A6 అనే సంఖ్య 4తో నిశ్శేషంగా భాగించవచ్చు. అయితే అటువంటి సంఖ్యలు ఎన్ని?
ఎ) 10 బి) 9 సి) 6 డి) 5

103. 53xy అనే సంఖ్య 4తో నిశ్శేషంగా భాగించవచ్చు. అయితే అటువంటి సంఖ్యలు ఎన్ని?
ఎ) 26 బి) 25
సి) 20 డి) 10

104. 3, 4, 5, 6 అనే అంకెలను ఉపయోగించి రాసిన 4 అంకెల సంఖ్యలు ఎన్ని 6తో నిశ్శేషంగా భాగించవచ్చు?
ఎ) 24 బి) 12
సి) 6 డి) 2

105. 1, 4, 5, 8 అనే అంకెలను ఉపయోగించి రాసిన 4 అంకెల సంఖ్యలు ఎన్ని 9తో నిశ్శేషంగా భాగించవచ్చు?
ఎ) 24 బి) 12
సి) 6 డి) 1

106. 4x468 అనే సంఖ్య 6తో నిశ్శేషంగా భాగించవచ్చు. అయితే x స్థానంలో ఉండే గరిష్ఠ అంకె?
ఎ) 9 బి) 8 సి) 7 డి) 6

107. ఏ కనిష్ఠ సంఖ్యను కలిపితే 289279ను 8తో నిశ్శేషంగా భాగించవచ్చు?
ఎ) 0 బి) 1 సి) 2 డి) 3

108. 145X2 అనేది 8తో నిశ్శేషంగా భాగించవచ్చు. x స్థానంలో ఉండే కనిష్ఠ అంకె?
ఎ) 0 బి) 1 సి) 2 డి) 7

109. 64కు గల సరి కారణాంకాల సంఖ్య?
ఎ) 8 బి) 7 సి) 6 డి) 1

110. 40 నుంచి 80 వరకు ఉండే ప్రధాన సంఖ్యలు ఎన్ని?
ఎ) 25 బి) 15 సి) 10 డి) 9

111. 36= a x a x b x b. ఇక్కడ a, bలు ప్రధాన సంఖ్యలు అయితే a+b=?
ఎ) 5
బి) 3వ ప్రధాన సంఖ్య
సి) ఒకట్ల స్థానంలో 5 ఉండే ప్రధాన సంఖ్య
డి) అన్నీ

112. రెండు సంఖ్యల క.సా.గు 90, గ.సా.భా 3 ఆ సంఖ్యల్లో ఒకటి 18 అయితే రెండో సంఖ్య?
ఎ) 270 బి) 27
సి) 18 డి) 15

113. ఏ కనిష్ఠ సంఖ్యలో ఉండే విద్యార్థులకు 5 మందిని కలిపితే వారిని 3 సమూహాలుగా 12, 15 లేక 18 ఉండే విధంగా విభజించవచ్చు?
ఎ) 180 బి) 175
సి) 185 డి) 150

114. ఏ గరిష్ఠ సామర్థ్యం ఉన్న పాత్రతో మూడు డ్రమ్ముల్లో ఉండే అయిల్ 32 లీ., 24 లీ., 40 లీ.,ను కొలవగలం?
ఎ) 3 లీ. బి) 4 లీ.
సి) 6 లీ. డి) 8 లీ.

సమాధానాలు

69. సి	70. సి	71. సి	72. సి
73. ఎ	74. బి	75. సి	76. డి
77. బి	78. సి	79. ఎ	80. సి
81. డి	82. డి	83. ఎ	84. బి
85. బి	86. సి	87. ఎ	88. సి
89. ఎ	90. ఎ	91. డి	92. సి
93. బి	94. బి	95. సి	96. సి
97. డి	98. డి	99. డి	100. డి
101. డి	102. డి	103. బి	104. బి
105. ఎ	106. బి	107. బి	108. బి
109. సి	110. డి	111. డి	112. డి
113. బి	114. డి		

బీవీ రమణ, డైరెక్టర్,
ఏకేఆర్ స్టడీసర్కిల్,
వికారాబాద్